RNI-TELTEL/2017/72695

15 జూన్ 2023

శుభ తెలంగాణ

గురువారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 6, సంచిక :100

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## బై బై ఇండియా.. దేశం వదిలి వెళ్ళిపోతున్న కోటీశ్వరులు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** దేశం విడిచి వెళ్లిపోతున్న కోటీశ్వరుల సంఖ్య అంతకంతకూ పెరిగిపోతోంది. అందులోనూ ఈ ఏడాది 6,500 మంది దేశం విడిచి వెళ్లే అవకాశముం దని వలస దారులను ట్రాక్ చేసే 'హెన్లీ ప్రైవేట్ వెల్త్ మైగ్రేషన్ రిపోర్ట్ 2023' నివేదించింది.

వివరాలు 2లో..




తెలంగాణ సెక్రటేరియట్ కు

## అంతర్జాతీయ పురస్కారం

- యాదాద్రి, కేబుల్ బ్రిడ్జి సహా 5 నిర్మాణాలకు అవార్డు
- గ్రీన్ యాపిల్ అవార్డులు ప్రకటించిన లండన్ సంస్థ
- స్పెషల్ ఆఫీస్ కేటగిరీలో పోలీస్ కంట్రోల్ టవర్ ఎంపిక
- ఈ నెల 16న లండన్ లో అవార్డుల ప్రదానోత్సవం

వివరాలు 2లో..

## ధరణి.. కేసీఆర్ అద్భుత దీపం కాదు

### 2008 లోనే ఈ - ధరణి ప్రవేశపెట్టిన ఒడిశా ప్రభుత్వం

### కాగ్ తప్పుపట్టడంతో అక్కడి సర్కారు వెనకడుగు

**కేసీఆర్ ను చెట్టుకు ఉరేసి చంపినా పాపం లేదు**



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ధరణి పోర్టల్ పై పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ధరణి వల్ల దోపిడీ జరిగిందని.. సీఎం కేసీఆర్ ను అసెంబ్లీ ప్రాంగణంలోని చెట్టుకు ఉరేసి చంపినా పాపం లేదంటూ విరుచుకుపడ్డారాయన. 2023, జూన్ 14వ తేదీన హైదరాబాద్ గాంధీభవన్ లో మాట్లాడుతూ ఈ విధంగా వ్యాఖ్యలు చేశారు రేవంత్ రెడ్డి. తెలంగాణ రైతులందరూ కేసీఆర్, కేటీఆర్ లను చెట్టుకు కట్టేసి.. రాళ్లతో కొట్టినా తప్పు లేదంటూ తీవ్రంగా మండిపడ్డారు. ఇలాంటి మాటలు అనటానికి తాము ఏ మాత్రం భయపడటం లేదన్నారు రేవంత్ రెడ్డి. ధరణి పోర్టల్ తెలంగాణ ప్రజలకు జీవన్మరణ సమస్య గా మారిందని రేవంత్ రెడ్డి అన్నారు. ధరణి పోర్టల్ వెనకాల దొరలు, రాజులు ఉన్నారని, కేసీఆర్ దోపిడీ, దొంగతనానికి అడ్డు అదుపులేకుండా పోయిందని ఆరోపించారు. కేసీఆర్ ధరణి

వివరాలు 2లో..



పరువు నష్టం కేసులో రాహుల్, సిద్ధరామయ్య, డీకేలకు కోర్టు నోటీసులు

- కర్ణాటక ఎన్నికల సమయంలో 40 శాతం కమీషన్ అంటూ కాంగ్రెస్ ప్రచారం
- నిరాధార ఆరోపణలు చేశారంటూ కోర్టుకెక్కిన బీజేపీ నేత
- కాంగ్రెస్ నేతలకు నోటీసులు జారీ చేయాలని ఆదేశాలు

వివరాలు 2లో..

## అమిత్ షా పర్యటన రద్దు

- బిపర్ జాయ్ తుపాను కారణంగా పర్యటన రద్దు
- షెడ్యూల్ ప్రకారం ఈ అర్ధరాత్రికి హైదరాబాద్ చేరుకోవాల్సిన అమిత్ షా
- ఖమ్మం సభ తేదీని త్వరలోనే ప్రకటిస్తామన్న బండి సంజయ్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కేంద్ర హోంశాఖ మంత్రి, బీజేపీ సీనియర్ నేత అమిత్ షా తెలంగాణ పర్యటన రద్దయ్యింది. జూన్ 15వ తేదీ ఆయన రాష్ట్రంలో పర్యటించాల్సి ఉంది. హైదరాబాద్ లోని పలువురు ప్రముఖులతో భేటీ కావటంతోపాటు.. భద్రాచలంలో రాములోరి దర్శనం.. ఆ తర్వాత ఖమ్మంలోని భారీ బహిరంగ సభలో పాల్గొనాల్సి ఉంది. తెలంగాణలో ఒక రోజు పూర్తి పర్యటన చేయాల్సిన ఆయన.. తన పర్యటనను రద్దు చేసుకున్నారు. గుజరాత్ రాష్ట్రంలో బిపర్ జాయ్ తుఫాన్ తీరం దాటనుంది. జూన్ 15వ తేదీ మధ్యాహ్నం తీరదాటనున్న తుఫాన్.. తీవ్ర ప్రభావం చూపనుంది. తీరం దాటిన తర్వాత అతి భారీ వర్షాలు పడతాయని.. వరదలు

వివరాలు 2లో..






## తమిళనాడులోకి సీబీఐకి నో ఎంట్రీ

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ రాకుండా నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఏ కేసులోనైనా దర్యాప్తు చేసుకునేందుకు గతంలో సీబీఐకి ఇచ్చిన అనుమతిని స్టాలిన్ ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. దీంతో ఇకపై తమిళనాడు రాష్ట్రంలో ఏ కేసునైనా సీబీఐ దర్యాప్తు చేయాలంటే.. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది.

వివరాలు 2లో..


## గుజరాత్ లో ఓ వైపు తుఫాన్.. మరోవైపు భూ ప్రకంపనలు

### బిపర్‌జోయ్ తుపానుకు ముందు గుజరాత్ కచ్‌లో భూకంపం!

### రిక్టర్ స్కేల్ పైన 3.5తో భూమి చిన్నగా కంపించినట్లు వార్తలు

### గుజరాత్ తీర ప్రాంతం నుండి 45,000 మందికి పైగా పౌరుల తరలింపు

### రంగంలోకి 13 ఎస్డీఆర్ఎఫ్, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ టీమ్




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఓవైపు.. బిపోర్‌జాయ్ తుపాను భయపెడుతుంటే.. మరోవైపు గుజరాత్ కచ్ ప్రాంతంలో భూకంపం సంభవించింది. కచ్ జిల్లాలో రిక్టర్ స్కేలుపై 3.5 తీవ్రంతో భూకంపం వచ్చింది. వరుసగా రెండు రోజులుగా దేశంలోని పలు ప్రాంతాల్లో భూకంపాలు సంభవిస్తున్నాయి. బుధవారం (జూన్ 14వ తేదీన) జమ్మూ

వివరాలు 2లో..

## నిమ్స్ కొత్త బ్లాక్ కు శంకుస్థాపన చేసిన సీఎం కేసీఆర్

### 2 వేల పడకలతో కొత్త బ్లాక్ నిర్మాణం

### భూమి పూజ చేసిన ముఖ్యమంత్రి

### 32 ఎకరాల స్థలంలో 3 బ్లాకులతో టవరు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** నిమ్స్ లో విస్తరణకు తెలంగాణ ముఖ్యమం త్రి కేసీఆర్ శ్రీకారం చు ట్టారు. కొత్త బ్లాక్ నిర్మా ణానికి బుధవారం శంకు స్థాపన చేశారు. దశాబ్ది బ్లాక్ పేరుతో ఎర్రమం జిల్ లో తలపెట్టిన

వివరాలు 2లో..

## లండన్ లో తెలుగు విద్యార్థిని దారుణ హత్య

### కత్తితో పొడిచిన బ్రెజిల్ యువకుడు

- యూనివర్శిటీ ఆఫ్ నాటింగ్ హామ్ లో చదువుతున్న తేజస్విని
- ఘటనలో తీవ్రంగా గాయపడిన మరో తెలుగు అమ్మాయి
- మృతురాలిది హైదరాబాద్ లోని చంపాపేట్

వివరాలు 2లో..



బీఆర్ఎస్ ఎంపీ, ఇద్దరు ఎమ్మెల్యేలపై

## ఐటీ దాడులు

### ఐటీ అధికారులకు కేంద్ర బలగాల భద్రత!

### ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి, మర్రి జనార్దన్ రెడ్డిలపై ఐటీ దాడులు

### తెల్లవారుజాము నుంచి సోదాలు నిర్వహిస్తున్న 50 బృందాలు

### ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ తో భారీ భద్రత




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బీఆర్ఎస్ నేతలను టార్గెట్ చేస్తూ ఈ ఉదయం నుంచి ఐటీ సోదాలు జరుగుతున్నాయి. బీఆర్ఎస్ కు చెందిన మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నివాసాలు, కార్యాలయాల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నా రు. మొత్తం 50 ఐటీ బృందాలు ఈ సోదాల్లో పాల్గొంటున్నాయి. కొండాపూర్ లోని లుంబిని ఎస్ఎల్ఎన్ స్ప్రింగ్స్ విల్లాస్ లోని కొత్త ప్రభాకర్ రెడ్డి నివాసంలో తెల్లవారుజాము నుంచే సోదాలు

వివరాలు 2లో..

# గుజరాత్ లో ఓ వైపు తుఫాన్.. మరోవైపు భూ ప్రకంపనలు

- మొదటి పేజి తరువాయి
కాశ్మీర్ లోని నాలుగు ప్రాంతాల్లో భూ ప్రకంపనలు సంభవించాయి. దోడా, కిష్త్వార్ జిల్లాలో స్కూళ్లను మూసేశారు అధికారులు. కిష్త్వార్ ప్రాంతంలో 3.3 తీవ్రతతో ఉదయం 8.29 గంటలకు భూకంప వచ్చినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సెస్మోలజీ వెల్లడించింది. దీనికి ముందు దోడాలో బుధవారం తెల్లవారుజామున 3.5 తీవ్రతతో, 4.3 తీవ్రతతో, దీనికి ముందు రియాసి జిల్లాలో 2.8 తీవ్రతతో తెల్లవారుజామున 2.43 గంటలకు భూకంపాలు వచ్చాయి.

అరేబియా సముద్రంలో ఏర్పడిన బిపోర్‌జాయ్ తుపాను తీరం దిశగా దూసుకొస్తోంది. గురువారం (జూన్ 15వ తేదీ) సాయంత్రం ఈ తుపాను ముందుగా అనుకున్నట్లు జఖౌ దగ్గర కాకుండా.. దిశ మార్చుకుని కచ్ దగ్గరే తీరం దాటనున్నట్లు చెబుతున్నారు. జూన్ 14వ తేదీ సాయంత్రం 3 గంటల సమయానికి గుజరాత్ తీరానికి 280 కిలోమీటర్ల దూరంలో ఉన్న తుఫాన్ కేంద్రం.. గంటకు 30 కిలోమీటర్ల వేగంతో దూసుకొస్తుంది. తీరం దాటే సమయంలో 150 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీయనున్నట్లు ప్రకటించింది వాతావరణ శాఖ. తుపాన్ ప్రభావంతో పలు రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. అటు గుజరాత్ లోని కచ్, ద్వారక, సౌరాష్ట్ర ప్రాంతాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు అధికారులు. కచ్, ద్వారక, పోర్‌బందర్, జామ్‌నగర్, మోర్బీ, జునాగఢ్, రాజ్‌కోట్ జిల్లాల్లో ఇప్పటికే విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. జూన్ 14, 15వ తేదీల్లోనూ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ తెలిపింది. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో 25 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనా ఆశ్చర్యం లేదని పేర్కొంది. లోతట్టు ప్రాంతాలకు వరదముప్పు పొంచి ఉందని హెచ్చరించింది. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. తీర ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇప్పటికే దాదాపు 50 వేల మందిని తరలించారు. తుపాను ప్రభావంతో గుజరాత్‌లోని పలు ప్రాంతాల్లో బలమైన ఈదురుగాలులు వీస్తున్నాయి. దీంతో చాలా చోట్ల చెట్లు నేలకూలాయి. ఇప్పటికే కొన్ని లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరి.. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రెస్క్యూ ఆపరేషన్‌కు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సిద్ధంగా ఉన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పటికప్పుడూ పరిస్థితిని సమీక్షిస్తున్నాయి. ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికే భారత ఆర్మీ బలగాలు రంగంలోకి దిగాయి. బిపోర్‌జాయ్ తుపాను ఎఫెక్ట్ తో గుజరాత్‌తో పాటు మరో ఎనిమిది రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేసింది. దీంతో కేరళ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, రాజస్థాన్, మధ్యప్రదేశ్, గోవా రాష్ట్రాలతో పాటు డామన్‌డయ్యూ, లక్షద్వీప్, దాద్రానగర్ హవేలీ కేంద్ర పాలిత ప్రాంతాలు అప్రమత్తమయ్యాయి. తుఫాన్ తీవ్రత దృష్ట్యా 95 రైళ్లను రద్దు చేసింది రైల్వే శాఖ. 11 జిల్లాల పరిధిలో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రజలు అత్యవసరం అయితేనే ప్రయాణాలు పెట్టుకోవాలని లేకపోతే వాయిదా వేసుకోవాలని రైల్వే శాఖ కోరింది. తీరంలో అలలు ఉధృతి ఎక్కువగా ఉంది. ప్రజలు ఎవరూ అటువైపు వెళ్లకుండా కోస్ట్ గార్డ్ సిబ్బంది మైకుల్లో ప్రకటిస్తున్నాయి. తుఫాన్ తీరం దాటే ప్రాంతాల్లోనే కాకుండా.. ఇతర ప్రాంతాల్లోని ప్రజలు కూడా సముద్రం వైపు వెళ్లొద్దని సూచించారు అధికారులు.

## ధరణి.. కేసీఆర్

# అద్భుత దీపం కాదు

- మొదటి పేజి తరువాయి
దోపిడీ చూస్తే..
అసెంబ్లీ ప్రాంగణంలోని చెట్టుకు ఉరేసి చంపినా పాపం లేదని వ్యాఖ్యానించారు. గల్ఫ్ దేశాల్లో కట్టేసి కొట్టినట్లు కేసీఆర్ ను చేసినా తప్పులేదన్నారు. ధరణి వెనకాల దోపిడీని ప్రజలకు వివరి స్తామ న్నారు. 75ఏండ్ల స్వతంత్ర్య దేశంలో ఎప్పుడూ ఇంత దోపిడీ జరగలేదన్నారు రేవంత్ రెడ్డి.

ILFS సంస్థ జాతీయ బ్యాంకులకు 90 వేల కోట్లకుపైగా నిండా ముంచిందని, అలాంటి దివాళ తీసిన సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ధరణి ఒప్పందం చేసుకుందని రేవంత్ రెడ్డి చెప్పారు. ILFS సంస్థకు ధరణిని కట్టబెట్టారని తెలిపారు. ప్రస్తుతం ధరణి పోర్టల్ శ్రీధర్ రాజు అనే వ్యక్తి చేతుల్లోకి వెళ్లిపోయిందన్నారు. ధరణి పోర్టల్ కోసం 2008లోనే ఒడిశా ప్రభుత్వం టెండర్ పిలిచిందని, తర్వాత ధరణి పోర్టల్ ను ఉపయోగిస్తే... అంతా తప్పుల తడకగా ఉందని కాగ్ రిపోర్టు ఇచ్చిందని రేవంత్ చెప్పారు. ధరణితో నష్టం వచ్చిందని కాగ్ రిపోర్ట్ లో పేర్కొన్నారని వివరించారు. ఒడిశాలోనూ ILFS సంస్థే ధరణిని నిర్వహించిందని, అలాంటి సంస్థతో కేసీఆర్ ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని వ్యాఖ్యానించారు. ధరణి వచ్చాక అంటే 22 నెలల్లో 50 వేల కోట్ల లావాదేవీలు జరిగాయని రేవంత్ రెడ్డి చెప్పారు. ధరణికి వస్తున్న డబ్బులన్నీ శ్రీధర్ రాజు అకౌంట్ లోకి వెళు_న్నాయని ఆరోపించారు. భూమి రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ప్రజలు చెల్లిస్తున్న డబ్బులన్నీ శ్రీధర్ రాజు అకౌంట్ లోకి వెళ్తున్నాయని, ఒకవేళ రిజిస్ట్రేషన్ కాకపోతే చెల్లించిన అమౌంట్ తిరిగి రావడం లేదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తీరు వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రజల డేటా ఫిలిప్పిన్ దేశానికి వెళ్తోందని వెల్లడించారు. కేసీఆర్, కేటీఆర్ ఇద్దరూ సైబర్ నేరగాళ్లు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు రేవంత్ రెడ్డి. ధరణి పోర్టల్ ద్వారా జరిగిన 25 లక్షల లావాదేవీలపై విచారణ జరగాలని డిమాండ్ చేశారు. తక్షణమే ధరణిపై సీఐజీ నివేదికను కేంద్ర ప్రభుత్వం అడగాలని డిమాండ్ చేశారు. భారతీయుల డేటాను ఇతర దేశాలకు ఇచ్చినందుకు.. సంబంధిత అధికారులను క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేయాలని కోరారు. ధరణి పోర్టల్ సింపుల్ సాఫ్ట్ వేర్ కాదన్నారు. దోపిడీ చేసేందుకే ధరణి తీసుకొచ్చారని వ్యాఖ్యానించారు రేవంత్ రెడ్డి.

# సీఎం రాష్ట్రాన్ని హరిఘోష పెడుతున్నాడు

## కేసీఆర్ కుటుంబం జైలుకు పోవడం ఖాయం..

హైదరాబాద్ : ముఖ్యమంత్రి కేసీఆర్ పై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ మండిపడ్డారు. సీఎం కేసీఆర్ తన సెటిల్ మెంట్ కోసమే.. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేసుకున్నట్లు బండి సంజయ్ ఆరోపించారు.



అటు మంత్రి కేటీఆర్ నలుగురు బీజేపీ కార్పొరేటర్ లు టచ్ లో ఉన్నారు అని అంటున్నాడు.. మాతో 20 మంది ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారన్నారు. తాము రాజకీయ వ్యభిచారులం కాదని%ాా% బీజేపీలో చేరాలి అంటే రాజీనామా చేయాలన్నారు. అంతేకాకుండా అటు కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు బండి సంజయ్. కాంగ్రెస్ ను జాకీ పెట్టిన లేవదని విమర్శించారు. అటు ఇటు కానోడితో ఎవరన్నా సంసారం చేస్తారా అని వ్యంగ్యంగా మాట్లాడారు బండి సంజయ్. అంతేకాకుండా BRS కాంగ్రెస్ కు స్పాన్సర్ చేస్తున్నారని ఆరోపించారు. %BRS% ఓడిపోతుందని తెలిసిన 30 నియోజక వర్గాల్లో కాంగ్రెస్ నేతలకు కెసిఆర్ డబ్బులు ఇస్తున్నాడన్నారు. మరోవైపు ధరణికి రైతు బంధుకు ఏమీ సంబంధం కేసీఆర్ చెప్పాలని అన్నారు. కేసిఆర్ కుటుంబం కోసమే ధరణి ఏర్పాటు చేసుకున్నారని.. ధరణి రాష్ట్రంలో ఏవిధంగా నడుస్తుందో తెలుసుకోవడానికి కేసీఆర్ నాతో నడిచే దమ్ముందా అని బండి సంజయ్ పేర్కొన్నారు. అంతేకాకుండా తెలంగాణలో నిరుద్యోగ యువతను మోసం చేయడానికే దొంగ నోటిఫికేషన్ లు ఇస్తున్నారన్నారు. కేసీఆర్ భూమి పూజ చేసిన శిలాఫలకాలతో మరో సెక్రటేరియట్ కట్టవచ్చని బండి సంజయ్ ఆరోపించారు. మరోవైపు రాష్ట్రాన్ని సీఎం హరిఘోష పెడుతున్నాడని విమర్శించారు. ఇక కేసీఆర్ కుటుంబానికి కౌంట్ డౌన్ స్టార్ట్ అయిందని.. జైలుకు పోవడం గ్యారంటీ బండి సంజయ్ విమర్శల వర్షం కురిపించారు.

# నిమ్స్ కొత్త బ్లాక్ కు శంకుస్థాపన చేసిన సీఎం కేసీఆర్

- మొదటి పేజి తరువాయి
ఈ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ప్రస్తుతం నిమ్స్ భవనానికి ఆనుకొని ఉన్న 32 ఎకరాల స్థలంలో 1571 కోట్ల రూపాయల వ్యయంతో కొత్త భవనాన్ని నిర్మించనున్నారు. 2 వేల పడకల సామర్థ్యంతో నిర్మించే ఈ కొత్త భవనంలో ఔట్ పేషెంట్, ఎమర్జెన్సీ వైద్యం కోసం ప్రత్యేక బ్లాకులు ఏర్పాటు చేయనున్నారు. 32 మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు, 6 మేజర్ మాడ్యులర్ థియేటర్లతో మొత్తం మూడు బ్లాకులలో నిమ్స్ టవర్ నిర్మించనున్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. వైద్యానికి, మానవ జీవితానికి ఎడతెగని సంబంధం ఉందని చెప్పారు. మన జీవితంలో వైద్యానికి ఎంతో ప్రాధాన్యం ఉందని గుర్తుచేశారు. ఇలాంటి కీలక రంగంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టిందని చెప్పారు. రాబోయే రోజుల్లో మహమ్మారులను ఎదుర్కోవాలంటే ఆరోగ్య శాఖ పటిష్ఠంగా ఉండాలని చెప్పారు. 2014 బడ్జెట్ లో వైద్యరంగానికి రూ.2,100 కోట్లు కేటాయించామని, అది కాస్తా 2023- 2024 నాటికి 12,367 కోట్లకు చేరిందని సీఎం వివరించారు. ఈ దశాబ్ది భవనాల నిర్మాణంతో నిమ్స్‌లో మరో 2 వేల పడకలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో దేశంలో అత్యధిక సూపర్ స్పెషాలిటీ పడకలు ఉన్న ఆసుపత్రిగా నిమ్స్ నిలవనుంది. ఈ కార్యక్రమంలో మంత్రులు హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా పర్యటన రద్దు

- మొదటి పేజి తరువాయి
వస్తాయని.. విద్యుత్ సరఫరా ఉండదని ఇప్పటికే వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలోనే అక్కడ సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించటానికి.. బాధితులకు మెరుగైన సౌకర్యాలు కల్పించటంలో భాగంగా.. అమిత్ షా తన పర్యటన రద్దు చేసుకున్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలపై సమీక్షల క్రమంలోనే.. తెలంగాణ పర్యటన వాయిదా పడింది. అమిత్ షా పర్యటన రద్దు అయినట్లు సమాచారం రావటంతో.. ఖమ్మంలోని బీజేపీ రాష్ట్ర నేతలు అందరూ హైదరాబాద్ తిరుగు పయనం అయ్యారు. మళ్లీ అమిత్ షా టూర్ ఎప్పుడు ఉంటుందనేది ఇప్పటి అయితే ప్రకటించలేదు. త్వరలో మళ్లీ కొత్త టూర్ షెడ్యూల్ రానున్నట్లు చెబుతున్నారు రాష్ట్ర బీజేపీ నేతలు.

## లండన్ లో తెలుగు విద్యార్థిని

# దారుణ హత్య

లండన్ లో విద్యను అభ్యసిస్తున్న తేజస్విని రెడ్డి అనే యువతి దారుణ హత్యకు గురయింది. బ్రెజిల్ కు చెందిన యువకుడు ఆమెపై కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన తేజస్విని అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. మరో తెలుగు అమ్మాయి అఖిల తీవ్రంగా గాయపడింది. హైదరాబాద్ చంపాపేట్ కు చెందిన తేజస్విని ఉన్నత విద్యాభ్యాసం కోసం లండన్ కు వెళ్లింది. తేజస్విని, అఖిల ఇద్దరూ యూనివర్శిటీ ఆఫ్ నాటింగ్ హామ్ లో చదువుతున్నారు. వీరిద్దరిపై దాడి చేసిన ఉన్మాది 50 ఏళ్ల మరో వ్యక్తిని కూడా పొడిచి చంపేశాడు. హంతకుడిని లండన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. మరోవైపు తేజస్విని మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వస్థలానికి రప్పించాలని ఆమె కుటుంబసభ్యులు కోరుతున్నారు.

# బీఆర్ఎస్ ఎంపీ, ఇద్దరు ఎమ్మెల్యేలపై ఐటీ దాడులు

- మొదటి పేజి తరువాయి
జరుగుతున్నాయి. యన కార్యాలయాలపై కూడా ఏక కాలంలో దాడులు జరుగుతున్నాయి. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 36లోని మర్రి జనార్దన్ రెడ్డి ఇంటికి వెళ్లిన ఐటీ అధికారులు సోదాలను నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ నేతలతో పాటు నగరంలోని వివిధ రియలెస్టేట్ సంస్థల కార్యాలయాలు, షాపింగ్ మాల్స్ లో కూడా రెయిడ్స్ జరుగుతున్నాయి. కేంద్ర బలగాల భద్రత మధ్య ఐటీ దాడులు జరుగుతున్నాయి. మరోవైపు బీఆర్ఎస్ నేతలపై ఐటీ దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో... సోదాలు జరుగుతున్న ప్రాంతాలు, హైదరాబాద్ లోని ఐటీ కార్యాలయం వద్ద ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ తో భారీ భద్రతను ఏర్పాటు చేశారు.

# తెలంగాణ సెక్రటేరియట్ కు అంతర్జాతీయ పురస్కారం

హైదరాబాద్ :అంతర్జాతీయ పురస్కారాలలో తెలంగాణ తన ఖ్యాతిని మరోసారి చాటుకుంది. లండన్ లోని గ్రీన్ ఆర్గనైజేషన్ ప్రకటించిన అవార్డుల జాబితాలో తెలంగాణలోని ఐదు కట్టడాలకు చోటు దక్కింది. రాష్ట్రంలో ఇటీవల నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయాన్ని గ్రీన్ యాపిల్ అవార్డు వరించింది. బ్యూటిఫుల్ వర్క్ స్పేస్ బిల్డింగ్ కేటగిరీలో తెలంగాణ సచివాలయం ఈ అవార్డును గెల్చుకుంది. హెరిటేజ్ కేటగిరీలో మొజాం జాహీ మార్కెట్ ను గ్రీన్ యాపిల్ అవార్డు వరించగా.. దుర్గం చెరువుపై నిర్మించిన కేబుల్ బ్రిడ్జికి యూనిక్ డిజైన్ కేటగిరీలో, స్పెషల్ ఆఫీస్ కేటగిరిలో రాష్ట్ర పోలీసుల ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ కు, మతపరమైన నిర్మాణాల కేటగిరిలో యాదాద్రి ఆలయానికి గ్రీన్ యాపిల్ అవార్డు వచ్చింది. తొలిసారి ప్రకటించిన ఈ ప్రతిష్టాత్మక అవార్డుల ప్రదానోత్సవం ఈ నెల 16న లండన్ లో జరుగనుంది. 'అందమైన భవనాల కోసం ఇంటర్నేషనల్ గ్రీన్ యాపిల్ అవార్డ్స్' లకు రాష్ట్ర ప్రభుత్వం తరపున డిపార్ట్‌మెంట్ అర్బన్, రియల్ ఎస్టేట్ సెక్టార్ దరఖాస్తు చేసినట్లు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ కార్యదర్శి అరవింద్ కుమార్ తెలిపారు. తెలంగాణలోని నిర్మాణాలకు అంతర్జాతీయ అవార్డులు రావడం రాష్ట్రానికి గర్వకారణమని ఆయన తెలిపారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ అవార్డులను అరవింద్ కుమార్ అందుకోనున్నారు.

# పరువు నష్టం కేసులో రాహుల్, సిద్ధరామయ్య, డీకేలకు కోర్టు నోటీసులు

హైదరాబాద్ :కర్ణాటకలో గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీపై కాంగ్రెస్ నేతలు తీవ్ర అవినీతి ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలు తమ పార్టీకి తీవ్ర నష్టం కలిగించేవిగా ఉన్నాయంటూ బీజేపీ నేత ఒకరు కోర్టును ఆశ్రయించారు. దీంతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కు బెంగళూరులోని స్పెషల్ కోర్టు సమన్లు జారీ చేసింది. కర్ణాటకలో ఇటీవలి వరకు ఉన్న బీజేపీ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందంటూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఆరోపించింది. బీజేపీ ప్రభుత్వం 40 శాతం కమీషన్ కు పాల్పడిందని, దీంతో గత నాలుగేళ్లలో రూ.1.5 లక్షల కోట్లు దోచేసిందని పేపర్లలో ప్రకటనలు ఇచ్చింది. అయితే నిరాధార ఆరోపణలు చేసిందంటూ బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కేశవప్రసాద్ మే 9న ఫిర్యాదు చేశారు. ఈ ఆరోపణలు బీజేపీకి నష్టం కలిగించేవిలా ఉన్నాయని ప్రైవేటు పిటిషన్ దాఖలు చేశారు. దీంతో కాంగ్రెస్ నేతలకు నోటీసులు జారీ చేయాలని అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను జులై 27కు వాయిదా వేసింది.

# తమిళనాడులోకి సీబీఐకి నో ఎంట్రీ..

- మొదటి పేజి తరువాయి
గతంలో తెలంగాణ సహా పలు రాష్ట్రాలు ఇదే తరహా నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. తమిళనాడు మంత్రి వి.సెంథిల్ బాలాజీని మనీలాండరింగ్ కేసులో ఈడీ అరెస్టు చేసిన కొన్ని గంటల వ్యవధిలోనే డీఎంకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడంపై సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థల్ని దుర్వినియోగపరుస్తోందంటూ తీవ్రంగా ఆరోపిస్తూ.. ఇప్పటికే దేశంలోని తొమ్మిది రాష్ట్రాలు సీబీఐకి జనరల్ కన్సెంట్‌ను ఉపసంహరించుకున్నాయి. ఆ జాబితాలో తెలంగాణ, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, కేరళ, ఝూర?ండ్, పంజాబ్, మేఘాలయ, మిజోరాం రాష్ట్రాలు ఉన్నాయి. తాజాగా తమిళనాడు రాష్ట్రం ఆ జాబితాలో చేరింది.

# బై బై ఇండియా.. దేశం వదిలి వెళ్ళిపోతున్న కోటీశ్వరులు

- మొదటి పేజి తరువాయి
ఈ జాబితాలో 13,500 మందితో చైనా అగ్రస్థానంలో ఉండగా, ఇండియా రెండో స్థానం(6,500), యునైటెడ్ కింగ్ డమ్ (3,200) మూడవ స్థానంలో ఉన్నాయి.ఒక మిలియన్ అమెరికన్ డాలర్ల విలువ కంటే (భారత కరెన్సీలో 8 నుంచి 10 కోట్లు) ఎక్కువ నెట్ వర్త్ ఉన్న వారిని కోటీశ్వరులుగా అంచనా వేస్తున్నారు. ఒకరకంగా ప్రపంచంలోని అగ్రశ్రేణి సంపన్నుల జాబితాలో భారతీయ పారిశ్రామికవేత్తలు పెరుగుతుండగా, అంతే సంఖ్యలో మిలియనీర్లు దేశం విడిచి వెళ్లిపోతున్నారు. ఈ వలసలు ప్రపంచవ్యాప్తంగా 2023 చివరినాటికి 1,22,000, 2024 చివరినాటికి 1,28,000 పెరిగే అవకాశం ఉందని హెన్లీ అండ్ పార్ట్‌నర్స్ సీఈఓ డాక్టర్ జుర్గ్ స్టెఫెన్ వెల్లడించారు.ఎక్కడికి తరలిపోతున్నారు.. వలస వెళ్తున్న కోటీశ్వరులు తమ కొత్త నివాసం కోసం వెతుకుతున్న దేశాల్లో యూఏఈ, సింగపూర్, ఆస్ట్రేలియా తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. 2023లో అత్యధికంగా 5,200 మంది మిలియనీర్లు ఆస్ట్రేలియా చేరే అవకాశం ఉందని హెన్లీ ప్రైవేట్ వెల్త్ రిపోర్ట్ అంచనా వేసింది. గతేడాది రికార్డు స్థాయిలో మిలియనీర్లను ఆకర్షించిన దుబాయి.. ఈ ఏడాది 4,500 మంది కొత్త మిలియనీర్‌లను స్వాగతించనున్నట్లు తెలిపింది. ఆయా దేశాల్లో ఉన్నటువంటి అనుకూలమైన పన్ను వాతావరణం, వ్యాపార అభివృద్ధికి సకల సౌకర్యాలు, సురక్షితమైన.. శాంతియుత వాతావరణం కలిగివుండటం వలసలకు దారితీస్తున్నాయి.


# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ.

★ తాసిల్దార్ అశోక్ కుమార్, సూపర్డెంట్ వీరన్న.



**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. గూడూరు మండల తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్ అదేవిధంగా ఆసుపత్రి సూపర్డెంట్ వీరన్న లు కలిసి ఎండాకాలంలో తీవ్రమైన ఎండలకు గురికాకుండా జాగ్రత్తలు వాయించాలని వారికి పండ్లు పంపిణీ చేసి వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి పేషెంట్లు ఎండాకాలంలో బయటికి రావద్దని అత్యవసర సమయం అయితేనే బయటికి రావాలని వారు రోగులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్లు భరత్ రెడ్డి, రమేష్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వారాహి విజయయాత్ర రూట్ మ్యాప్.




**శుభ తెలంగాణ :**పవన్ కళ్యాణ్ వారాహి విజయయాత్ర రూట్ మ్యాప్ ను జనసేన పార్టీ విడుదల చేసింది. ఉభయ గోదావరి జిల్లాల్లో 11 నియోజకవర్గాల్లో ఈ రోజు నుంచి యాత్ర తొలి దశ ఉంటుందని ట్వీట్ చేసింది. అన్నవరం, ప్రత్తిపాడు, పిఠాపురం, కాకినాడ రూరల్, కాకినాడ అర్బన్, ముమ్మిడివరం, అమలాపురం, పి.గన్నవరం, రాజోలు, నరసాపురం, పాలకొల్లు, భీమవరంలో వారాహి యాత్ర కొనసాగుతుందని పేర్కొంది.

# 188 మండలాల్లో తీవ్ర వడగాలులు.. జాగ్రత్త!



**శుభ తెలంగాణ :** ఏపీలో నైరుతి రుతుపవనాలు విస్తరిస్తున్నా.. ఎండ తీవ్రత మాత్రం తగ్గడం లేదు. ఇవాళ 188 మండలాల్లో 3 తీవ్ర వడగాలులు, 195 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. తూర్పుగోదావరి, గుంటూరు, కాకినాడ, పల్నాడు, అనకాపల్లి, ఏలూరు, అంబేడ్కర్ కోనసీమ, కృష్ణా, ఎన్టీఆర్, పశ్చిమ గోదావరి, నెల్లూరు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో వడగాలుల ప్రభావం తీవ్రంగా ఉంటుందని, జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది.

# ఏపీలో ఎన్ని MBBS సీట్లు...




**శుభ తెలంగాణ :**ఆంధ్రప్రదేశ్ నీట్ యూజీ ఫలితాలు నిన్న రాత్రి విడుదల కాగా.. ఏపీ నుంచి 42,836 మంది క్వాలిఫై అయ్యారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఏపీలో కొత్తగా ఏర్పాటుకానున్న 5 మెడికల్ కాలేజీల్లో 750 సీట్లు అందుబాటులోకి రానున్నాయి. దీంతో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో %వీదీదీూ% సీట్ల సంఖ్య 2,785కు చేరాయి. అటు తిరుపతిలోని పద్మావతి ఉమెన్ మెడికల్ కాలేజీలో 175 సీట్లున్నాయి. అలాగే 18 ప్రైవేటు మెడికల్ కళాశాలల్లో 3వేల వరకు సీట్లు ఉన్నాయి.

# 15వ రోజు ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్ సేవలు.



**శుభ తెలంగాణ :**చిలకలూరిపేట గడియార స్తంభం సెంటర్‌లో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న అన్న క్యాంటీన్‌కు నిరుపేదలు, కార్మికుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్ వద్ద నిత్యం వందలాది మందికి నాణ్యమైన, రుచికరమైన భోజన వసతి కల్పిస్తున్నారు. 15వ రోజు అన్న క్యాంటీన్ వద్ద 530 మందికి భోజనాలు సరఫరా చేశారు. అన్న క్యాంటీన్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారు. 15వ రోజు 8వ కౌన్సిలర్ కొత్త కుమారి, కొత్త కోటేశ్వరరావు, కేబీ రోడ్ మస్తాన్‌వలి, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు తన్నీరు పుల్లారావు, 7వ వార్డు పార్టీ అధ్యక్షుడు షేక్ బాజీ, 25వ వార్డు పార్టీ నాయకులు అద్దంకి ఉదయ్‌శంకర్ సింగ్, కరీమ్, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు, ఐటీడీపీ కార్యకర్త సురేష్ తదితరులు స్వచ్ఛందంగా సేవలు అందించారు.

# రైతు వ్యతిరేక ప్రభుత్వం వైసీపీకి పతనం తప్పదు: మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు.




- కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధర ఏమాత్రం సరిపోదు: ప్రత్తిపాటి
- వ్యవసాయం, సాగునీటి రంగాలపై వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం: ప్రత్తిపాటి

**శుభ తెలంగాణ :**ఏపీ రైతు సంఘం సదస్సులో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి

రైతు వ్యతిరేక విధానాలను అవలంబించిన ప్రభుత్వాలకు పతనం తప్పదని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు హెచ్చరించారు. పల్నాడు జిల్లా నరసరావుపేట ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి రైతు సమ్మేళనంలో ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. వ్యవసాయం నిలవాలి.. రైతు గెలవాలి అనే అంశంపై ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడారు. గత నాలుగేళ్లలో వ్యవసాయ రంగానికి ప్రభుత్వం మొండిచేయి చూపెట్టిందని దుయ్యబట్టారు. సంక్షేమంపైనే దృష్టి పెట్టి సాగునీటి, వ్యవసాయ రంగాలతో పాటు అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని ప్రత్తిపాటి ఆరోపించారు. తెదేపా హయాంలో పోలవరం ప్రాజెక్టుకు చంద్రబాబు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి పనులు చేయించారని తెలిపారు. ప్రతి సోమవారం పోలవరంపై సమీక్ష నిర్వహించి పనులు పరిగెత్తించారని ప్రత్తిపాటి చెప్పారు. వైకాపా ప్రభుత్వం రివర్స్ టెండర్ పేరుతో పోలవరాన్ని అటకెక్కించిందని ప్రత్తిపాటి అన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ప్రత్యక్షంగా, పరోక్షంగా 13 జిల్లాలకు లబ్ధి చేకూరేదని తెలిపారు. నదుల అనుసంధానికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని.. నదుల అనుసంధానికి కూడా పెద్దపీట వేసి పట్టిసీమ ద్వారా గోదావరి-కృష్ణా నదులను అనుసంధానం చేశామని ప్రత్తిపాటి తెలిపారు. భవిష్యత్‌లో తాగు, సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా నదుల అనుసంధానంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని.. పండించిన పంటకు కూడా సహకారం లేకుండా పోయిందని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. ఉభయ గోదావరి జిల్లాల్లో జరిగిన నష్టాన్ని చూసేందుకు కూడా సీఎం జగన్ వెళ్లలేదని దుయ్యబట్టారు. పల్నాడు ప్రాంతంలో వాణిజ్య పంటలు మిరప, పత్తికి పెద్దఎత్తున నష్టం జరిగిందని... రైతులను కనీసం పలకరించిన వారు కూడా లేరని పేర్కొన్నారు. రైతుల్లో కూడా ఐక్యత రావాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఢిల్లీ రైతుల పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రత్తిపాటి కోరారు. కేంద్రం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేసేవరకు అవిశ్రాంతంగా పోరాడారని.. అలాంటి పోరాట స్ఫూర్తి దక్షిణ భారతదేశంలో కూడా రావాలని కోరుకుంటున్నానని తెలిపారు. పోరాటాలు జరిగినప్పుడే స్వామినాథన్ సిఫార్సులు అమలవుతాయని, నదుల అనుసంధానం జరుగుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా రైతుల వెంట నడుస్తాయని అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే స్వామినాథన్ కమిటీ సిఫార్సులు కాగితాలకే పరిమితమయ్యాయని.. అన్ని రాజకీయ పార్టీలు మాటలు చెబుతున్నాయి తప్ప ఆచరణలో చూపటం లేదని అన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేస్తే రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పల్నాడు జిల్లాలో తెదేపా ప్రభుత్వ హయాంలోనే వరికపూడిశెల ప్రాజెక్టును ప్రారంభించామని... హరిశ్చంద్రాపురం నుంచి నకరికల్లు వరకు మరో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశామని.. టెండర్లు పిలిచి పనులు కూడా ప్రారంభించామని.. వైకాపా ప్రభుత్వం వచ్చాక 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంగా ఉందని ప్రత్తిపాటి తెలిపారు. ప్రైవేటు వడ్డీకి రుణాలు తీసుకోకుండా బ్యాంకులు కూడా సకాలంలో రైతులకు రుణాలు ఇవ్వాలని ప్రత్తిపాటి సూచించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పెంచిన మద్దతు ఏమాత్రం సరిపోదని.. అకాల వర్షాలకు పంట మునిగి రైతులు పెద్దఎత్తున నష్టపోతున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

# సీఎం సహాయనిది పేదలకు వరం





**ఇబ్రహింపట్నం, శుభ తెలంగాణ :**ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం రోజున ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం గ్రామానికి చెందిన అడవమ్మా కి 60,000 రూ,నరసమ్మ కి 38,000 రూ, ఆధిబట్ల మున్సిపాలిటీ మంగళ్ పల్లికి చెందిన బాలకృష్ణ 33,000రూ, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఖానాపూర్ కి చెందిన బుగ్గరాములు కి 25,000రూ రూపాయలు తో కలిపి మొత్తంగా 1,56,000 రూపాయల విలువ చేసిన ముఖ్యమంత్రి సహాయనిది(%జవీ=ఖీ%) చెక్కులను ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మంజూరు చేయించగా స్థానిక నాయకులతో కలిసి మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ..పేద కుటుంబాలకు పెద్ద కష్టం వచ్చి పడితే ముఖ్యమంత్రి ఆపద్బాంధవుడిగా ఈ పథకం ద్వారా వేలాది రూపాయలు అందజేసి వారి ప్రాణాలను కాపాడుతున్నారన్నారు. కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స అందజేసి ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందన్నారు. సిఎం సహాయ నిధి పథకం పేదలకు వరంగా మారింది అన్నారు. ఈ పథకం ద్వారా వేలాది మంది ప్రజల ప్రాణాలను తెలంగాణ ప్రభుత్వం కాపాడుతుంది అన్నారు. . సీఎం కేసీఆర్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 96వ రోజు టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంత్ రెడ్డిఆధ్వర్యంలో హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్ర



**కుత్బులపూర్ శుభ తెలంగాణ :**నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఫేస్ -వన్ లోని జెండా ఎగరవేసి ఇందిరమ్మ కాలనీ ఫేస్ - టు వరకు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంత్ రెడ్డి గడప గడపకు హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్ర చేస్తు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ ,కరపత్రాలను అందజేస్తూ బిజెపి , బిఆర్ఎస్ ప్రభుత్వాల ద్వందనీతిని, అధికారం కోసం మోసపూరిత హామీలతో ప్రజలకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే యూత్ కమిషన్ను ఏర్పాటు చేసి,రూ. పది లక్షల వరకు వడ్డీ లేని రుణ సదుపాయ కల్పన. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం యాదవ్ , సిహెచ్ .జీతయ్య ,బి . శంకర్ ,ఏ .మధుసూదన్ రెడ్డి, ఎండి . అంజాద్ ,కొలన్ జీవన్ రెడ్డి,అమృతయ్య ,లక్ష్మణ్ ,రఫాత్ , ఎం.ఎస్ . చౌదరి ,అరవింద్ , బి ఈ .రాజు ,కొలన్ సత్తి రెడ్డి ,ఏనుగుల సత్తి రెడ్డి,మాధవ్ రెడ్డి, వీర బాబు,మహేష్ ఎన్ ఎస్ యు ఐ లీడర్ గొంగుల నవీన్, మహిళ నాయకులు మరియు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**నందివనపర్తి లో మూడు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరవుతున్నారని నందివనపర్తి గ్రామ సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ అన్నారు. గ్రామ అభివృద్ధిలో ముందంజలో ఉందని చెప్పడానికి గురువారం జరగనున్న అభివృద్ధి పనుల శంకుస్థాపనలు ప్రారంభోత్సవ కార్యక్రమాలే నిదర్శనమని చెప్పవచ్చు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోనే నందివనపర్తి గ్రామం అతి పెద్ద గ్రామ పంచాయతీగా చరిత్ర చెబుతుంది. శాంతి భద్రత విషయంలోనూ ఆధ్యాత్మిక చింతనలో సమన్వయ పనిచేస్తారని నంది వనపర్తి గ్రామానికి పెట్టింది పేరు ప్రఖ్యాతలుగాల్సింది. గ్రామంలోని ప్రధాని రోడ్డు అయినా నందీశ్వరాలయం నుండి గ్రామం ముందు నంది వరకు గల రోడ్డు టి ఎస్ ఐ ఐ సి నిధుల ద్వారా మంజూరైన రెండు కోట్లతో రూపాయల తో 33 ఫీట్ల విస్తీర్ణంలో పక్కా నిర్మాణం చేపట్టడం జరుగు తోందని ఆర్ అండ్ బి అధికారులు డిఇ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. నూతనంగా నిర్మించబడిన గ్రంథాలయం భవనం,ప్రహరీ గోడ, ఎస్సీ కమ్యూనిటీ హాల్, సిసి రోడ్లు, భూగర్భ మురికి కాలువలు, స్మశాన వాటికలు, తదితర అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించినట్లు సర్పంచి కంబాలపల్లి ఉదయశ్రీ రవీందర్ రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి , ఎంపిపి కోప్పు సుకన్య బాషా, జెడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, సర్పంచ్, ఎంపీటీసీ రజిత రాజు నాయక్, ఉప సర్పంచ్ మూడేళ్ల గోవర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు గ్రామస్తులు అందరూ కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నట్లు పేర్కొన్నారు

# ప్రభుత్వ పాఠశాల లలో స్కావెంజర్ల ను వెంటనే నియమించాలి- తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం

**శుభ తెలంగాణ :** తొర్రూర్ లోని స్థానిక ఉన్నత పాఠశాల లో జరిగిన సమావేశం లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు మాట్లాడుతూ పాఠశాల లలో స్కావెంజర్లు లేక పోవడం వలన తరగతి గదుల ను,టాయిలెట్ల ను శుభ్రం చేసుకోవడం ఇబ్బందికరం గా ఉందని కావున స్కావెంజర్ ల నియామకం వెంటనే చేపట్టాలని సందర్భం గా ప్రభుత్వాన్ని కోరారు.అదే విధంగా పెండింగ్ డి.ఏ,పిఆర్ సి బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు.పాఠ్య పుస్తకాలు విద్యార్థులకు పూర్తి స్థాయిలో సకాలం లో అందే విధం గా చూడాలని కోరారు. అపరిష్కృతం గా ఉన్నటువంటి విద్య రంగ,ఉపాధ్యాయ సమస్యలన్నింటిని పరిష్కరించాలని కోరారు.కార్యక్రమం లో దంతాలపల్లి మండల అధ్యక్ష ప్రధాన, కార్యదర్శులు,తెమడ. హరిబాబు,మేరుగు రమేష్ తొర్రూర్ మండల ప్రధాన కార్యదర్శి ఆకోజు అరుణ్ కుమార్, నర్సింహులపేట మండల అధ్యక్షులు,అమరగొండ. మహేందర్,నెల్లికుదురు మండల ప్రధాన కార్యదర్శి కొండం సుధాకర్, పెద్దవంగర మండల ప్రధాన కార్యదర్శి కోదూరు మధుసూదన్ రెడ్డి ఉపాధ్యాయులు




గుజరాతి శివకుమార్,వీరేశం,తదితరులు,పాల్గొన్నారు.

# వైద్యరంగంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానం

**ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**

**దేశంలో కార్పొరేట్ వైద్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ**

**బస్తీ దవాఖానల స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలు**

**వైద్య సిబ్బంది కృషితో రాష్ట్రంలో వైద్యరంగం పురోభివృద్ధి**

**కరోనా సమయంలో వైద్య సిబ్బంది ప్రజలకు అందించిన సేవలు అమోఘం**



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం బొంగ్లూర్ లోని కళ్లెం జంగారెడ్డి గార్డెన్ లో వైద్య ఆరోగ్యశాఖ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నేడు అత్యాధునిక హంగులతో పురోగమిస్తూ కార్పొరేట్ స్థాయిని మించిన వైద్యం ప్రజలకు అందుబాటులోకి వచ్చిందన్నారు. తెలంగాణలో వైద్య విప్లవానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కర్మ,కర్త,క్రియ అని కొనియాడారు. తొమ్మిదేళ్లలోనే వైద్య రంగంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా ఎదిగిందని అన్నారు. తల్లీ పిల్లల సంరక్షణ కోసం 14 రకాల వస్తువులతో ఇస్తున్న కేసీఆర్ కిట్ ఎంతో సత్ఫలితాలు అందించిందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రసవాలు గణనీయంగా పెరిగాయని అన్నారు. బస్తీ దవాఖానల స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో మరింత మెరుగైన వైద్య సేవలను అందించాలన్న లక్ష్యంతో వేలకు పైగా పల్లె దవాఖానలను ఏర్పాటు చేస్తుండడం ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనమన్నారు.క్షేత్ర స్థాయిలో సేవలందిస్తున్న ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది కృషితో రాష్ట్రంలో వైద్యరంగం పురోభివృద్ధి సాధిస్తోందని అన్నారు. కరోనా సంక్షోభ సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా క్షేత్రస్థాయి సిబ్బంది ప్రజలకు అందించిన సేవలు అమోఘమని ప్రశంసించారు. ప్రభుత్వం అమలు చేసే ఏ కార్యక్రమమైనా, ఏ సంక్షేమ పథకమైనా పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యేందుకు ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఇదే స్ఫూర్తితో పని చేస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలనే ప్రభుత్వ సంకల్పాన్ని నెరవేర్చాలని పిలుపునిచ్చారు. తల్లి కడుపులో ఎదుగుతున్న దశలోనే ఆడపిల్లలకు పౌష్టికాహారాన్ని అందించటం తల్లీ బిడ్డల ఆరోగ్యానికి కీలకమని, జాతీయ శాంపిల్ సర్వే ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పౌష్టికాహార లోపంతో శిశు జననాలు అధికంగా ఉన్న జిల్లాలను గుర్తించడం జరిగిందన్నారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు 'కేసీఆర్ పౌష్టికాహారం కిట్' అనే పథకాన్ని ప్రవేశపెట్టి ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్ల సమన్వయంతో గర్భిణీ స్త్రీలకు రెండు పర్యాయాలు న్యూట్రిషన్ కిట్లను అందజేయడమే కాక వారికి కావాల్సిన వైద్య సదుపాయాలను, మందులను ఉచితంగా అందించిందని తెలిపారు. రెండు సంవత్సరాల క్రితం నిర్వహించిన జాతీయ శాంపిల్ సర్వే ద్వారా ఈ పథకం సత్ఫలితాలను సాధించిందని, ఆరోగ్యకరమైన శిశువుల జననం జరుగుతున్నదని తెలుస్తున్నది. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను ప్రజలు గుర్తించినందున ప్రభుత్వ వైద్యశాలల్లో గర్భిణి స్త్రీల సుఖ ప్రసవాల సంఖ్య పెరిగిందన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో ఆడబిడ్డను ప్రసవిస్తే కేసీఆర్ కిట్ ద్వారా పుట్టిన ఆడ శిశువులకు పదమూడు వేలు లభిస్తున్నది. ఆడ శిశువుల జననం తర్వాత ఆరేళ్ళలోపు చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందజేసి వారిని పూర్తి ఆరోగ్యవంతమైన పౌరులుగా తీర్చిదిద్దాలన్న దృఢ సంకల్పంతో ప్రభుత్వం 'ఆరోగ్యలక్ష్మి' పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. ఇందులో భాగంగా అంగన్వాడీల ద్వారా ఆరేళ్లలోపు చిన్నారులకు, గర్భిణి స్త్రీలకు జాతీయ పౌష్టికాహార సంస్థ నిర్దేశించిన నియమాలకు అనుగుణంగా సంపూర్ణమైన మాంసకృతులు, విటమిన్లు, మినరల్స్‌ను పౌడరు రూపంలో అందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకట చారి,డి. ఎం.హెచ్.వో డాక్టర్ ధరణి కుమార్, ఆదిభట్ల మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న చిరంజీవి, ఇబ్రహింపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి,ఎంపీపీ కృపేష్,జెడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, ఎమ్మార్వో రామ్మోహన్, అనిత రెడ్డి,ఎంపీడీవో విజయలక్ష్మి, మమతాభాయ్, శ్రీనివాస్, డాక్టర్లు కిరణ్,ప్రసాద్,సరిత, శ్వేత,పూనం,నాగయ్య,రాజేశ్వరి శ్రావణ్, సైదులు, డాక్టర్లు, నర్సులు,ఆశ వర్కర్లు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈటెల రాజేందర్ గారిని శాలువా కప్పి సన్మానించిన బీజేపీ తొర్రూరు శ్రేణులు..



**శుభ తెలంగాణ :**ఈ రోజు తొర్రూర్ మండలంలోని రెడ్డి గార్డెన్స్ లో తన వ్యక్తిగత సహాయకుడు భరత్ వివాహానికి హాజరైన మాజీమంత్రి, హుజురాబాద్ శాసనసభ్యులు గౌ శ్రీ"ఈటెల రాజేందర్ గారిని తొర్రూరు మండల బీజేపీ శ్రేణులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసిఆర్ ప్రజాకంతక పాలనకు చరమగీతం పాడి రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలో పేదల ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని తెలిపారు.రాష్ట్రంలో నియంత్రృత్వ, నిరంకుశ పాలన కొనసాగుతోంది అని తెలిపారు.ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ రైతుల చేతులకు బేడీలు వేసి జైళ్ళకు పంపిన రైతు వ్యతిరేక ప్రభుత్వం కేసిఆర్ సర్కారు అని తెలిపారు.ప్రదాని నరేంద్ర మోడీ గారి 9ఏళ్ళ పరిపాలన పూర్తిగా పారదర్శక పాలన, అవినీతి రహిత సుపరిపాలన అని తెలిపారు.ప్రపంచం లోనే అత్యంత సుస్థిర ఆర్థిక వ్యవస్థ భారత్ సొంతం చేసుకుంది అని అది కేవలం నరేంద్ర మోడీ గారి సమర్థ నాయకత్వం లోనే సాద్యం అని తెలిపారు.బీజేపి శ్రేణులు క్షేత్ర స్థాయిలో కష్ట పడి పని చేసి రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం కోసం క్రృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మానుకోట జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాంచందర్ రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య, తొర్రూరు శాఖ అధ్యక్షుడు, జిల్లా నాయకులు రంగు రాములు,రచ్చ కుమార్,అలిసేరి రవిబాబు,రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్,పెదవంగర మండలం అధ్యక్షుడు బొమ్మనబోయిన కుమార్, పైండ్ల రాజేష్,గుండా సురేష్, పప్పుశెట్టి సంతోష్, కుమ్మరి కుంట్ల శివ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏరియా జనరల్ ఆస్పత్రిలో 88 లక్షల 88వేలతో నిర్మించిన

- **D.E.I.C బ్లాక్ ను రాష్ట్ర గిరిజన, స్త్రీ - శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ గారు ప్రారంభించారు.**
- **అంతరం రేడియోలజీ ల్యాబ్ ను మంత్రి ప్రారంభించారు.**
- **రోగుల బంధువుల కోసం నిర్మించిన విశ్రాంతి షెడ్డును మంత్రి ప్రారంభించారు.**
- **గర్భిణీలకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ మంత్రి అందించారు.**
- **అనంతరం మెడికల్ కాలేజీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ...**



**శుభ తెలంగాణ :**

- తెలంగాణ రాష్ట్రంలో పేదలకు నాణ్యమైన కార్పొరేట్ వైద్యం అందుతుంది..
- సంపూర్ణ ఆరోగ్య తెలంగాణ సాధనలో భాగంగా రాష్ట్రంలో మహిళలు, శిశువులలో పోషకాహార లోపాన్ని నివారించేందుకు గౌరవ సీఎం కేసీఆర్ గారు విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలను తీసుకువచ్చారు.
- ఆరోగ్యలక్ష్మీ, కేసీఆర్ కిట్‌తో బాల, బాలికల నిష్పత్తిలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది.
- మాతా, శిశు మరణాలు తగ్గడం రేటు దేశంలో అత్యధికంగా తెలంగాణలో నమోదైంది.
- షోపకాహార లోపాన్ని నివారించి, శిశువు ల, మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపర్చడానికి ఆరోగ్య వంతమైన పోషకాహారాన్ని అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు సిద్ధం చేస్తోంది.
- గత ప్రభుత్వాలు వైద్య ఆరోగ్యం కోసం 4వెల కోట్లు ఖర్చు చేస్తే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 12వేల325 కోట్ల ఖర్చు చేస్తున్నాం.
- దేశంలో ఎక్కడా లేనివిధంగా
- డయాలసిస్ బోధకాలకు పెన్షన్ అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం.
- 680 వేల మందికి 250 కోట్లతో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ అందిస్తున్నాము.
- గత ప్రభుత్వ ఇలాంటి పథకాలు అమలు చేయలేదు.
- ప్రజల కోసం ఇంత సూక్ష్మంగా ఆలోచించే ముఖ్యమంత్రి ఈ రాష్ట్రనికి ఉండటం మన అదృష్టం.
- ప్రభుత్వ ఆసుపత్రిలో రికార్డు స్థాయిలో నార్మల్ డెలివరీలు పెరిగాయి.
- మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జనరల్ ఆస్పత్రిలో 24 గంటల్లో 19కాన్పులు చేసిన వైద్య బృందాన్ని ఈ సందర్భంగా మరోసారి అభినందిస్తున్నాను.
- గతంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో తగిన వైద్య సదుపాయాలు లేక ప్రజలకు నమ్మకం సన్నగిల్లింది.
- వైద్యం కోసం ప్రజలు భూములు, ఇల్లు, వాకిలి అమ్ముకుని మరింత నిరుపేదలుగా మారేవారు.
- తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కెసిఆర్ ప్రజారోగ్యం మీద దృష్టి సారించి మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలందించేందుకు పూనుకున్నారు.
- ఇదివరకే ఉన్న పథకాలను పటిష్టం చేస్తూనే కొత్త పథకాలను కూడా రూపొందించారు. దీంతో ఒకప్పుడు నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు.. అని వలస పాలనలో పాడుకున్న పాటను.. తెలంగాణ స్వయంపాలనలో పోదాం పావె బిడ్డా.. సర్కారు దవాఖానకు అని జనం మార్చి పాడుకుంటున్నారు.
- ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలన్నీ నేడు పురుడు పోసుకున్న తల్లుల నవ్వులతో, పసిపిల్లల కేరింతలతో కళకళలాడుతున్నాయి.
- తెలంగాణలో ప్రభుత్వ వైద్యానికి జనాదరణ పెరుగుతుందనడానికి.. కార్పొరేట్ దవాఖానాల్లో గిరాకీ తగ్గి వెలవెలబోవడమే సాక్ష్యం.
- ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కుమారి అంగోత్ బిందు, శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్ రావు, ఎంపీ మాలోత్ కవిత, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఫరిద్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టు మురళికి చేయూత.

- **వర్కింగ్ జర్నలిస్టు ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందజేత.**

**శుభ తెలంగాణ :**) తొర్రూరు రిపోర్టర్ గా విధులు నిర్వహిస్తున్న వెలికట్ట గ్రామానికి చెందిన బొచ్చు మురళి తల్లి రాజమ్మ ఇటీవల పరమపదించగా బుధవారం దశదినకర్మ లో భాగంగా తొర్రూర్ వర్కింగ్ జర్నలిస్టులు తోటి జర్నలిస్టుకు చేయూత అందించాలనే సదుద్దేశంతో వర్కింగ్ జర్నలిస్టులు కొమ్మనబోయిన యాకయ్య, కుక్కల కృష్ణ, చేను రామకృష్ణ, కొమ్ము దేవేందర్, బందు మహేందర్, ధరావత్ రాజేందర్, పస్తం సాంబ, వేర్పుల మహేష్, దుస్సోజు వీరాంజనేయులు, పెండోట కిషన్ రావు, తదితరుల సహాయ సహకారాలతో 50 కేజీల బియ్యాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులందరూ సంఘటితంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు. ఎవరు ఏదో చెప్తున్నారు అని ఆలోచించకుండా కలం కార్మికులంతా ఒక్కటిగా ఉండి ఎవరికి ఏ కష్టం వచ్చినా ఒకరికి ఒకరు అండగా ఉండాలని తెలిపారు. అనంతరం బొచ్చు మురళి నాతోటి జర్నలిస్టులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో గడల శ్రీనివాస్, నల్లపు రాజు, ఎండి అమీర్, వెల్తూరి పూర్ణచందర్,దుర్సోజు వీరాంజనేయులు, గంగారపు మధు,



సారయ్య మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్త దానం ప్రాణదానంతో సమానం - పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ సతీమణి ఉమాదేవి




**శుభ తెలంగాణ :**

- పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్త దాతల దినోత్సవం - 2023 సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కత్తిరించి జ్యోతి ప్రజ్వలన చేసి "బ్లడ్ డొనేషన్ క్యాంప్" ను ప్రారంభించిన ఎస్పీ సతీమణి ఉమాదేవి
- ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ వారు మరియు ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ వారు సంయుక్తంగా ఈ రక్తదాన శిబిరాన్ని చేపట్టినారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరపున డాక్టర్ కంజుల జగన్మోహన్ రెడ్డి మరియు ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ తరపున పల్నాడు జిల్లా డిఎంహెచ్ఓ శోభారాణి హాజరైనారు.
- ప్రపంచ రక్త దాతల దినోత్సవం - 2023 సంధర్భంగా ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం ఎంతో గొప్పవిషయం. ఈ కార్యక్రమాన్ని ప్రారభించడం చాలా సంతోషంగా ఉందని ఎస్పీ సతీమణి ఉమాదేవి తెలిపారు.
- రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేయడంతో సమానం కావున ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడటానికి ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఎస్పీ సతీమణి ఉమాదేవి తెలిపారు.
- ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం జూన్ 14న 'ప్రపంచ రక్త దాతల దినోత్సవం' జరుపుకుంటారు. ఏదయినా ప్రమాదం జరిగినప్పుడు రక్త స్రావం అవుతుంది కావున ఆ సమయంలో వారు కోలుకోవాలంటే రక్తం కావాలి. కానీ కొంత మంది రక్తదానం చేస్తే నీరసం తో పడిపోతారనే భయంతో ముందుకు రావడం లేదు. కానీ మీరు ఇక్కడ ఒకటి ఆలోచించండి. మీరు రక్త దానం చేయడం వలన ఒక ప్రాణం నిలబడుతుంది. రక్తదానం చేసేవాళ్లు ఉంటేనే అత్యవసర పరిస్థితుల్లో ఇంకొకరి ప్రాణం కాపాడొచ్చని తెలిపారు. అలాగే రక్త దానం ద్వారా సేకరించిన రక్తంలో ఒక్క రక్తపు బొట్టు కూడా వృధా అవ్వకుండా చాలా జాగ్రత్తగా దానిని భద్రపరచాలని రెడ్ క్రాస్ సొసైటీ వారికి శ్రీ ఎస్పీ గారు సూచించారు. అలాగే ఈ రోజు రక్తదానం చేసిన పోలీస్ వారికి, మహిళ పోలీస్ లకు, యువతకు అభినందనలు తెలియజేసి ఇంకా యువత, ప్రజలు కూడా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఎస్పీ సూచించారు.
- పల్నాడు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడం ఆరోగ్యానికి ఎంతో మంచిది, రక్తదానం చేయడం వలన ఆరోగ్యసమస్యలు వస్తాయి అనే మాట అవాస్తవం కావున ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఇంతమంది చేత రక్తదానం చేయించి తద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడడానికి తమ సహాయాన్ని అందించిన పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి ఐపీఎస్ కి మరియు వారి సతీమణి ఉమాదేవి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ ని మరియు వారి సతీమణి ఉమాదేవి ని ఘనంగా సన్మానించారు.
- ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు విద్యార్థులు "226 మంది" రక్తదానం చేశారు. లి53 సంవత్సరాల వయస్సులో 54 సార్లు రక్తదానం చేసిన నరసరావుపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ భక్తవత్సల రెడ్డి ని, 21 సార్లు రక్తదానం చేసిన ఏఎన్ఎస్ కానిస్టేబుల్ ఎల్ శ్రీనివాసరావును మరియు 6 సార్లు రక్తదానం చేసిన ఉమెన్ కానిస్టేబుల్ ఐ కీర్తి నీ , అలాగే 29 సార్లు రక్తదానం చేసిన గాయత్రి ఎలక్ట్రానిక్స్ యజమాని శ్రీనివాస రెడ్డి ని ఈ సందర్భంగా ఎస్పీ వీరందరినీ సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు.
- ఈ రక్తదాన శిబిరానికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేసిన అదనపు ఎస్పీ(ఏఆర్) రామచంద్రరాజు ని, ఏఆర్ డిఎస్పీ చిన్నికృష్ణ ని, %= ×% లను ఎస్పీ అభినందించారు.
- ఈ రక్తదాన శిబిరానికి పట్టణంలోని యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తాన్ని దానం చేసినారు.
- ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడంలో సహకారం అందించిన డి ఎం హెచ్ ఓ శోభారాణి , రెడ్ క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా చైర్మన్ డాక్టర్ కంజుల జగన్ మోహన్ రెడ్డి , శ్రీ పి వి యం శరత్ బాబు వైస్ చైర్మన్, బత్తుల మురళీ , డాక్టర్ సృజన , రామాంజనేయులు , గెల్లి వీరా రెడ్డి , మేనేజింగ్ కమిటీ సభ్యులను ఎస్పీ అభినందించారు.
- ఈ కార్యక్రమంలో ఎస్పీ, అదనపు ఎస్పీ(ఏఆర్) రామచంద్రరాజు, క్రైమ్ అదనపు ఎస్పీ ఎస్ కె చంద్రశేఖర, నరసరావుపేట డిఎస్పి కె.వి మహేష్ , డాక్టర్లు, పోలీసు అధికారులు మరియ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ఉచిత వైద్య శిబిరం

- **సిఐటియు మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు డిమాండ్**
- **కార్మికులకు ప్రభుత్వం నుండి వైద్య సదుపాయాలు కల్పించాలి**
- **భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి**
- **కార్మిక సంఘానికి ఇన్సూరెన్స్ సౌకర్యాలు పెంచాలి**
- **వైద్య శిబిరంలో పాల్గొన్న కార్మిక శ్రేణులు**

**శుభ తెలంగాణ :**నెల్లికుదురు మండలంలోని మునిగలవీడు గ్రామంలో భవన నిర్మాణ కార్మికులకు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. (సిఐటియు) మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు, పాల్గొని మాట్లాడుతూ... ప్రభుత్వ పరంగా చేస్తున్న వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలని అదేవిధంగా కార్మిక రంగాలుగా ఉన్నటువంటి భవన నిర్మాణ కార్మికులకు వారికి ఇన్సూరెన్స్ సౌకర్యాలు పెంచాలని. హమాలీ కార్మికులకు సంక్షేమ పథకాలు భాగంగా హమాలి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని వైద్య విభాగంలో భాగంగా కార్పొరేటు హాస్పిటల్లో కూడా ప్రభుత్వం వైద్య సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. వైద్య శిబిరంలో వివిధ రకాల పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. డాక్టర్లు క్యాంపు కోఅర్డినేటరు ఉపేందర్, డిసి ప్రేమ్ కుమార్, సిబ్బంది మరియు గ్రామస్తులు యాకూబ్, ఎల్లయ్య, ఉప్పలయ్య శ్రీనివాస్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com